Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక : 96 | హైదరాబాద్ | మంగళవారం | 19 -12 - 2023 | పేజీలు : 8 | రూ.4




## ఉజ్వల భవితకు
## వారసత్వ పరిరక్షణ



**- సోమనాథ్‌తో ఆరంభమైన సాంస్కృతిక పునర్నిర్మాణం, బానిసత్వ భావజాలం నుంచి విముక్తి పొందాం - స్వరవేద్ మహామందిర్ ఆరంభంలో ప్రధాని మోడీ, ఏడంతస్తుల అతి పెద్ద ధ్యాన మందిర కేంద్రం**

**తెలంగాణ వీణ/వారణాసి :** దేశం దాస్య మనస్తతత్వం నుంచి విముక్తి పొందిందని, తన తరాల ఉజ్వల వారసత్వం పట్ల గర్విస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. సోమవారం ఆయన తమ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరాన్ని ఆరంభించారు. 'స్వరవేద్ మహామందిర్'గా నిలిచిన ఈ ధ్యాన కేంద్రాన్ని జాతి జనులకు అంకితం చేస్తున్నట్లు తొలుత ప్రధాని ప్రకటించారు. మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో ఆయన పరాయి పాలకుల గురించి ఘాటైన విమర్శలకు దిగారు."బానిసత్వ దశలో పాలకులు అణచివేతకు దిగారు. భారతదేశ వైభవాన్ని దెబ్బతీసేందుకు యత్నించారు. ముందుగా మన సంస్కృతి చిహ్నాలను తమ దాడికి నిర్ణీతంగా ఎంచుకున్నారు. ధ్వంసం చేశారు. ఎప్పుడైతే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందో అప్పుడు మనకు ఇటువంటి మన సాంస్కృతిక ప్రతీకల పునర్నిర్మాణం అత్యవసరం అయింది. ఈ దిశలో పరుగులో ఇది మైలురాయి' అని ప్రధాని తెలిపారు. అయితే ఈ ప్రక్రియకు కూడా వ్యతిరేకత వ్యక్తం అయిందని, సోమనాథ్ దేవాలయ పునర్నిర్మాణంలో కొంత ప్రతికూలత వెలువడిందని గుర్తు చేశారు. ఈ వ్యతిరేక భావజాల ప్రభావం దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చిందన్నారు. ఈ పరిణామంతో మనం పూర్తి స్థాయిలో

వివరాలు 2లో



# 'కాళేశ్వరం'పై త్వరలో జ్యుడీషియల్ కమిషన్

**- నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలకు సీఎం రేవంత్ స్పష్టీకరణ - మేడిగడ్డ కుంగుబాటు,అన్నారం బుంగలపై సమగ్రనివేదిక ఇవ్వండి - మరమ్మతులపై యూటర్న్‌నేపథ్యంలో ఎల్అండ్‌టీపైచర్యలు చేపట్టండి - గత సర్కారు హయాంలోకొత్తగా చేపట్టిన ప్రాజెక్టుల ఖర్చు వివరాలు ఇవ్వాలని ఆదేశం - 20న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై కీలక ప్రకటనకు చాన్స్ - నీటి పారుదల శాఖ మంత్రి,ఈఎన్‌సీలతో సీఎం సమీక్ష - గ్రేటర్ హైదరాబాద్‌కు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచన**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై త్వరలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తామని.. ప్రాజెక్టును నిర్మించిన అధికారులు, ఇంజనీర్లు ఏం చెప్తారో కమిషన్‌కే చెప్పుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం బ్యారేజీకి బుంగలు పడిన ఘటనలకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఈఎన్‌సీ (జనరల్) సి.మురళీధర్, కొత్తగూడెం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు, ఈఎన్‌సీ (ఓఅండ్ఎం) బి.నాగేందర్‌రావు తదితరులతో సీఎం ఆదివారం రాత్రి తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలోని 7వ నంబర్ బ్లాక్‌లో పిల్లర్ కుంగిపోగా.. బ్యారేజీ పునరుద్ధరణ బాధ్యతతమదేనని నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ మరుసటి రోజే ప్రకటించిందని, ఇప్పుడు యూటర్న్ తీసుకోవడం ఏమిటని ఈ సందర్భంగా రేవంత్ నిలదీసినట్టు తెలిసింది.గత ప్రభుత్వంలో సొంత ఖర్చుతో మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు

వివరాలు 2లో

## 2024 చంద్రయాన్ సంవత్సరం

**- రానున్న ఏడాదిలో 12 చంద్ర మండల యాత్రలు**



**తెలంగాణ వీణ/గోల్డెన్ కొలరాడో :** మరో పక్షం రోజుల్లో వచ్చి వాలే 2024 కొత్త సంవత్సరం సరికొత్త ప్రత్యేకతను సంతరించుకోనుంది. 2024 సంవత్సరం చంద్రయాన లేదా చంద్ర మండల యాత్రల సంవత్సరం కానుంది. ఈ విషయాన్ని 2023 ఏడాదికి కౌంట్‌డౌన్ల దశలో 360 ఇన్ఫో ఆర్గ్ అనే వినూత్న శాస్త్రీయ సాంకేతిక విషయాల కేంద్రం వెలువరించింది. మోనా ష్ వర్సిటీ దీనిని నెలకొల్పింది. 2024లో దాదాపు 12 చంద్ర మండల యాత్రలు వివిధ దేశాలనుంచి తలపెట్టారు. ఈ ఏడాది 12 నెలల కాలం లో చంద్రమండలంపై దాదాపు 12 అంతరిక్ష నౌకలు దిగడం లేదా, చంద్రయాన్ దిశలో ఉండటం జరుగుతుంది.వీటిలో మూడు కేవలం జనవరిలోనే ఉంటాయి. జపాన్‌కు చెందిన స్లిమ్ మిషన్ జనవరి 19న చంద్రుడిపై వాలేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఈ అంతరిక్ష ప్రయో గ యాత్ర విజయవంతం అయితే ప్రపంచంలో చంద్రుడి వద్దకు వ్యోమనౌకలను పంపించిన ఐదో దేశం అవుతుంది. ఇప్పటివరకూ ఈ ఘనత జాబితాలో రష్యా, అమెరికా, చైనా, ఇండియా ఉన్నాయి. ప్రైవేటు కంపెనీలు కూడా చంద్రుడిపై యాత్రకు ఏర్పాట్లు చేసుకున్నాయి. నాసా కు చెందిన వాణిజ్య విభాగాలు చంద్రుడిపైకి యాత్రల క్రమంలో ముందున్నాయి. ప్రపంచస్థాయిలో దేశాలకు అంతరిక్ష ప్రయోగాలకు చంద్రుడు అత్యంత దగ్గరి మజిలీ అయ్యాడు.

## మిడ్ మానేర్ బాధితుల సమస్యలు పరిష్కారించాలి

**- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎంపి బండి సంజయ్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కరీంనగర్ జిల్లా మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను ప్రస్తావించడం అభినందనీయమని ఎంపి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి బహిరంగ లేఖ రాశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను వివరిస్తూ ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లించాలని కోరారు.నీలోజిపల్లి నుండి నందిగామ, ఆగ్రహారం వరకు ఇండస్ట్రీయల్ కారిడార్‌ను, స్కిల్ డెవలెప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేయాలన్నారు. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న ఓ ప్రజా ప్రతినిధి సహా వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని, త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా అకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలని సూచించారు. అదే విధంగా 2009 కొత్త గెజిట్ ప్రకారం 2015 నాటికి 18 ఏళ్లు నిండిన

వివరాలు 2లో

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన హెచ్ఎండిఏ అధికారులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్ఎండిఏ కమిషనర్, జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన దాన కిషోర్, ఆమ్రపాలి సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఏఎస్ అధికారులు బదిలీల కార్యక్రమంలో భాగంగా ఎంఏయుడి ముఖ్యకాదర్శిగా, హెచ్ఎండిగా దానకిషోర్, జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలిని ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే.

# ఉజ్వల భవితకు వారసత్వ పరిరక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మనూన్యత వైఖరిలోకి కూరుకుపోయామని, ఇదో అగాధం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏడు దశాబ్దాలకు కాలచక్ర పరిభ్రమణం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాలకు నిలిచిపోయిన కాల చక్రం కదలిక ఏర్పడింది. ఎర్రకోట సాక్షిగా మనం బానిసత్వ మనస్తత్వం నుంచి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాం. ఇప్పుడు తెరమరుగు అయిన మన పూర్వపు వైభవాల ప్రతీకల నిర్మాణ పనులలో ఉన్నామని ప్రధాని తెలిపారు. సోమనాథ్ నుంచి ఈ ప్రక్రియ ఆరంభం అయిందని, ఇది ఇప్పుడు ఉద్యమ స్థాయిలో ముందుకు పోతోందని వివరించారు. ఇక్కడి విశ్వనాధుని ఘనత భారతదేశానికి ఉన్న అవిధ్వంసకర వైభవాన్ని శక్తిని ఇతరులకు చాటుతోందని కొనియాడారు. సమున్నత కేదార్‌నాథ్ ఇప్పుడు అభివృద్ధి శిఖరాల దిశలో ఉందని మహాకాళ్ మహాలోక్ వారసత్వ వైభవాన్ని చాటుకొంటోందని తెలిపారు.అజరామరానికి ఇవన్నీ కూడా సంకేతాలుగా నిలిచాయని చెప్పారు, బుద్ధ సర్క్యూట్ ఆరంభం తరువాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ సోదరులను ఇండియాకు, ఇక్కడి ఆధ్యాత్మిక చింతనకు ఆహ్వానించడం జరిగింది. ఇప్పుడు శ్రీరాముడి మహావలయ నిర్మాణం పనులు మరింత వేగవంతం అవుతోంది. వచ్చే కొద్ది వారాలలో ఇందులో భాగంగా అత్యంత ప్రధానం, హృదయ స్పందన వంటి అయోధ్య రామాలయ నిర్మాణం పూర్తి అవుతుందని వెల్లడించారు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్ని జరగాలని అనుకున్నా, ఈ పవిత్ర మహాయజ్ఞాల దిశలో అడుగులు పడాలనుకున్నా ముందుగా మనం మన సామాజిక నిత్యసత్యాలను జీర్ణించుకోవల్సిందే.మన సొంతమైన సాంస్కృతికతను గుర్తింపును నిలబెట్టుకోవల్సిందే అని తెలిపారు. దేశంలోని చారిత్రక స్థలాలను మరింతగా తీర్చిదిద్దడం జరుగుతోంది. ఇప్పుడు అత్యంత అధునాతన సౌకర్యాలతో ఇవి విలసిల్లుతున్నాయని, వారణాసి ఒక్కటి చాలు మన పూర్వ వైభవాన్ని మనం ఎంత శీఘ్రగతిన ముందుకు తీసుకువెళ్లుతున్నామనేది తెలియచేయడానికి సాక్షం అవుతుందన్నారు. ధ్యాన కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి కూడా విచ్చేశారు. సిఎం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రధాని కలియతిరిగారు. ఈ కేంద్రానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి. ఒకేసారి 20000 మంది వరకూ ఇక్కడ ఆసీనులై ధ్యానం సాగించవచ్చు.

### ప్రజానీకానికి ప్రధాని నవ సంకల్పాలు

ప్రధాని సోమవారం వారణాసి నుంచి దేశ ప్రజల ముందుకు తొమ్మిది సంకల్ప తీర్మానాలు, పలు విజ్ఞప్తులు ప్రతిపాదించారు. దేశ సంక్షేమ సౌభాగ్యం కోసం వీటిని పూర్తి స్థాయిలో నెరవేర్చేందుకు అంతా కలిసి ఆచరించాలని, ఈ మేరకు ప్రతిన వహించాలని కోరారు. వారణాసిలో స్వర్‌వేద్ మహా మందిర్ ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ తెలిపారు. ఆ తొమ్మిది ఇవే... 1. ప్రతి నీటి బొట్టును ఆదాచేయాలి. జలసంరక్షణలో పాలుపంచుకోవాలి. 2. డిజిటల్ లావాదేవీలపై గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలను చైతన్యపర్చాలి. ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహించాలి. 3. మీరుండే గ్రామ, పట్టణం, నగరం స్వచ్ఛతలో అగ్రగామి అయ్యేలా చూడాలి. 4. స్థానిక స్వదేశీ ఉత్పత్తులను సాధ్యమైనంత వరకూ వాడాలి. వాడిపించాలి. 5. దేశంలో మనం పలు ప్రాంతాలను సందర్శించాలి. పర్యాటకానికి జైకొట్టాలి. 6. సహజసిద్ధ సాగుపద్ధతులపై రైతులను చైతన్యపర్చాలి. దీనితో ఈ నేల తల్లి పరిరక్షణ వీలవుతుంది. ఈ సందేశం ప్రచారం చేయాలి. 7. తృణధాన్యాలు అయిన రాగులు ఇతరత్రాలను రోజువారి ఆహారంలో అంతర్భాగం చేసుకోవాలి. శ్రీ అన్నను ప్రోత్సహించాలి. 8. శారీర ధారుఢ్యాన్ని పెంచుకోవాలి. యోగా లేదా క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి. జీవిత ప్రక్రియలో ఇదో అంతర్భాగం కావాలి. 9. ఇది అత్యంత ముఖ్యమైనది ప్రతి ఒక్కరూ కనీసం ఓ పేద నిరుపేద కుటుంబానికి చేదోడువాదోడుగా నిలవాలి. వారిని ఆదుకోవాలి. దేశంలో పేదరిక నిర్మూలనకు మీరు సైతం పాత్ర పోషించాలి.

# 'కాళేశ్వరం'పై త్వరలో జ్యుడీషియల్ కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించేందుకు స్వచ్ఛందంగా అంగీకరించిన ఎల్‌అండ్‌టీ.. ఇప్పుడు ఎందుకు మాట మార్చిందని ప్రశ్నించినట్టు సమాచారం. ఈ అంశంలో జ్యుడిషియల్ కమిషన్‌కు వివరణ ఇచ్చుకోవాలని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ వ్యవహారంలో నిబంధనల మేరకు ఎల్‌అండ్‌టీపై చర్యలకు ఉపక్రమించాలని, అందుకు ఉన్న అవకాశాలను నివేదించాలని ఆదేశించినట్టు సమాచారం.

### కొత్త ప్రాజెక్టుల ఖర్చు వివరాలివ్వండి

గత ప్రభుత్వ హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల ఖర్చులపై పూర్తి వివరాలు అందజేయాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ వద్ద వినిపించాల్సిన వాదనలు, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా ఈ సమావేశంలో చర్చించారు.ఇక యాసంగి పంటలకు నీళ్లిచ్చే చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అయితే కృష్ణా బేసిన్‌లోని శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో నిల్వలు అడుగంటిపోయాయని, ఈ రెండు ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టుకు యాసంగిలో సాగునీరు ఇవ్వలేమని సీఎంకు ఈఎన్‌సీలు నివేదించారు. దీంతో హైదరాబాద్ జంట నగరాలతోపాటు మహబూబ్‌నగర్ జిల్లాకు వేసవిలో తాగునీటి సమస్య ఎదురవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.ఎగువన ఉన్న నారాయణపూర్ జలాశయం నుంచి కృష్ణానదిలో ఊట నీళ్లు వస్తాయని, మహబూబ్‌నగర్ జిల్లాకు తాగునీటి ఇబ్బందులు ఉండవని ఈఎన్‌సీలు సీఎంకు వివరించినట్టు తెలిసింది. ఎండాకాలంలో హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్‌లోని నిల్వలను పరిరక్షించాలని సీఎం స్పష్టం చేసినట్టు సమాచారం.

### శాసనసభలో ప్రకటించి..

ఈ నెల 20 నుంచి తిరిగి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో నీటిపారుదల శాఖపై కీలక ప్రకటన చేస్తానని.. అన్ని వివరాలతో తనకు నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. నాగార్జునసాగర్ ఆయకట్టుకు యాసంగిలో నీరు ఇవ్వలేని పరిస్థితి, దీనికి కారణాలు, బాధ్యులు ఎవరన్న అంశంపై సీఎం అసెంబ్లీలో ప్రకటన చేయవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశాల్లోనే జ్యుడిషియల్ కమిషన్‌ను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వివరించాయి.

### సాగర్ కింద క్రాప్ హాలిడే!

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద ఆయకట్టుకు యాసంగిలో సాగునీటి సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం సాయంత్రమే అధికారులతో సమీక్షించారు. సాగర్‌లో నిల్వలు అడుగంటిన నేపథ్యంలో యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించాలని ఈఎన్‌సీలు సూచించినట్టు తెలిసింది.

# ప్రయాణికుల భద్రత కోసం ద.మ. రైల్వే రక్షణ దళం స్పెషల్ డ్రైవ్

**- పలువురిపై కేసులు నమోదు..**

**నగదు, ఇతర వస్తువుల జప్తు**




**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం ( ఆర్.పి.ఎఫ్) ప్రయాణికుల రక్షణ భద్రత పట్ల నిబద్ధతకు తిరుగులేని ప్రదర్శనగా డిసెంబర్ 1 నుండి 15వ వరకు పక్షం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించింది. దక్షిణ మధ్య రైల్వేజోన్ లో విశాలమైన అధికార పరిధి అంతటా ఈ దళం రైల్వే ప్రాంగణంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో శ్రద్ధగా పనిచేస్తూ ప్రశంసనీయమైన విజయాలను సాధించింది. ఆర్.పి.ఎఫ్ బృందాలు రూ.15 లక్షలు కలిగిన 60 కిలోల బరువున్న గంజాయితో సహా గణనీయమైన నిషిద్ధ నిల్వలను విజయవంతంగా జప్తు చేశారు. అదనంగా, వారి అప్రమత్తత ఫలితంగా రూ. 64,523 విలువ చేసే 931 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని 6 మంది వ్యక్తులను అరెస్టు చేశారు.తద్వారా అక్రమ మాదకద్రవ్యాల రవాణాకు వ్యతిరేకంగా నిర్ణయాత్మక ప్రయత్నాన్ని సూచిస్తుంది. అయితే ఆర్.పి.ఎఫ్ విజయ పరంపర అక్కడతో ముగియలేదు. న్యాయం కోసం నిరంతర ప్రయత్నాల వలన రూ.1,34,340 విలువ కల్గిన రైల్వే సామాగ్రిని దొంగిలించే దుర్మార్గపు కార్యకలాపాలకు పాల్పడిన 24 మంది వ్యక్తులను పట్టుకుని నేరస్థులపై చట్టపరమైన వేగవంతమైన దృఢమైన చర్యలు తీసుకుంది. 635 రైల్వే రిజర్వేషన్ టిక్కెట్ల అనధికార బుకింగ్ 24 కేసులు నమోదు చేయడం ద్వారా రూ. 12,64,984 అంచనా విలువ మొత్తం టిక్కట్లను పట్టుకుంది. వీటితో పాటు 555 మంది వ్యక్తులు ధూమపాన ఉల్లంఘనలకు, మరో 807 మంది అతిక్రమించినందుకు కేసులు నమోదు చేసింది. వాహనాలతో ఎల్.సి. గేట్లను ఢీకొట్టడం నడుస్తున్న రైళ్లపై రాళ్లు రువ్వడం వంటి ప్రమాదకర ప్రవర్తనలకు పాల్పడుతున్న 20 మంది వ్యక్తులకు కఠినమైన చర్యలు తీసుకుంది. సిగ్నల్ కేబుల్లను కత్తిరించడం, కమ్యూనికేషన్ సిస్టమ్లలో జోక్యం చేసుకోన్న 16 మంది వ్యక్తులపైనా కేసులు నమోదు చేసింది. దీనితోపాటు ఫుట్ బోర్డు ప్రయాణించినందుకు 70 కేసులు, మహిళల కోచ్‌లలో ప్రయాణించిన పురుష ప్రయాణికులపై 72 కేసులు రైల్వేలను పరిశుభ్రంగా మార్చే దిశలో రైల్వే ఆవరణలో చెత్తను వేసినందుకు మరో 290 కేసులు నమోదుచేసింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, దక్షిణ మధ్య రైల్వే ఐ.జి.కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ అరోమా సింగ్ ఠాకూర్‌లు ఈ సందర్భంగా ఆర్.పి.ఎఫ్ బృందాన్ని , సిబ్బందిని ప్రశంశించింది. రైలు వినియోగదారులందరికీ నిరంతరాయ , సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైల్వే రక్షణ దళం దృఢంగా ఉందని ఆయన తెలియజేశారు.

## అసెంబ్లీ స్పీకర్, మంత్రులను,ఎమ్మెల్యేలను గ్రాండ్ ఫినాలేకు ఆహ్వానించిన ఆటా ప్రతినిధులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఈ నెల 30న రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఆటా సేవా కార్యక్రమాల గ్రాండ్ ఫినాలే కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలను ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా ఆధ్వర్యంలో ఇతర ప్రతినిధులు స్పీకర్‌ను వారి నివాసంలో, మంత్రులను సెక్రటేరియట్ లో కలిసి వారిని ఆహ్వానించారు.ఆటా గ్రాండ్ ఫినాలే తో పాటు, 2024 జూన్ 7,8,9 తేదీలలో అమెరికా, అట్లాంటా లో నిర్వహించే కాన్ఫరెన్స్ కు కూడా హాజరై అక్కడి తెలుగు వారికి తమ అభినందనలు తెలియచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటా కో చైర్ వేణు సంకినేని, ఆటా సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి అల, ట్రెజరర్ సతీష్ రెడ్డి, జాయింట్ ట్రెజరర్ రవీందర్ గూడూరు, 18వ ఆటా కాన్ఫరెన్స్ కన్వీనర్ సాయి సూధిని, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ కాశీ కొత్త, నరసింహారెడ్డి ద్యాసాని, ఇండియా కో ఆర్డినేటర్ జ్యోత్స్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు రవాణా సంస్థ, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా పొన్నం బాధ్యతలు స్వీకరణ




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రోడ్డు రవాణా సంస్థ , బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సచివాలయం ఐదో అంతస్తులో ఉన్న (రూమ్ 27,28, 29)కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన కార్యాలయంలో తనకు కేటాయించిన సీట్లో కూర్చున్నారు.రోడ్డు రవాణా సంస్థ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, ఎమ్మెల్యేలు, నాయ కులు హాజరై మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## మిడ్ మానేర్ బాధితుల సమస్యలు పరిష్కారించాలి

(మొదటి పేజీ తరువాయి)

యువతీ,యువకులకు ముంపు పరిహారం, పట్టా ఇస్తానని ఇచ్చిన హామీ నేటికి ముందుకు పడలేదని, దీనిపై పరిశీలించాలని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం మిడ్ మానేర్ ముంపు బాధితుల కోసం కొదురుపాకలో నిర్వహించిన అఖిల పక్ష మహాధర్నాలో పాల్గొన్ని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, మాట నిలబెట్టుకోవాలన్నారు.

## కాంగ్రెస్ నాయకులు చాలా కష్టపడ్డారు: మాణిక్ రావు ఠాక్రే



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు చాలా కష్టపడ్డారని తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పిఎసి తొలి భేటీ జరిగింది. పిఎసి భేటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి, కమిటీ సభ్యులు హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే అంశంపై చర్చలు జరిపారు. కాంగ్రెస్ విధానాలు, హామీలను ప్రజలు విశ్వసించారని, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మంచి విజయం కల్పించారని మాణిక్ రావు కొనియాడారు. పార్లమెంటు ఎన్నికలపై పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. మంచి విజయాలు అందేలా కష్టపడి పని చేయాలని సూచించారు.

## ఆసిఫాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘానికి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలు నిర్వహించి ఎస్టీ మహిళను ఎన్నుకునేలా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పంచాయితీ రాజ్ చట్టం– 2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ మెన్ పదవికి ఎస్టీ మహిళకు రిజర్వ్ చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా చైర్మన్ గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ, గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో 15 జెడ్పీటిసిలకు నలుగురు ఆదివాసి, గిరిజన మహిళలు జెడ్పీటిసిలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆ స్థానంలో ఎస్టీ మహిళను ఎంపిక చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఎన్నికలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్ ఉన్నారు.



తెలంగాణ వీణ
ఆంధ్రప్రదేశ్



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సిఐటియు వినతి**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెరుగుదల ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని కోరుతూ సోమవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సిఐటియు వినతిపత్రం అందజేసింది. ముందుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మల్లు భట్టి విక్రమార్కను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి బృందం సచివాలయంలో కలిసి అభినందనలు తెలియజేసింది. సింగరేణి మొదటి సమీక్షలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావించినందుకు సిఐటియు ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, కోలిండియా వేతనాల అమలు, జీఓ నెం.22పై



సింగరేణి యాజమాన్యం గత రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లింపు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రమైన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) అందజేసి వివరించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల ఇతర సమస్యల పరిష్కారానికై చొరవ చేయాలని విజ్ఞప్తి చేసింది. సిఐటియు వినతి పత్రంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిఐటియు ప్రతినిధి బృందానికి హామీనిచ్చారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందం యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## కందుకూరులో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు



**తెలంగాణ వీణ/కందుకూరు ప్రతినిధి:** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా కందుకూరు కరెంట్ ఆఫీస్ సెంటర్లో 18న జె పద్మ జనార్ధన రెడ్డి చైర్మన్ ఏపీ సిపిడిసిఎల్ వారి ఆదేశాలతో కెవిహెచ్. సత్యనారాయణ ఏఈ ఒంగోలు ఆదేశాల మేరకు ర్యాలీ ప్రోగ్రాంనకు. ముఖ్య అతిథిగా శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి వచ్చి జెండా ఊపి ర్యాలీను ప్రారంభించడం జరిగింది. ముఖ్య ఉద్దేశం మనకున్న విద్యుత్తును దుబారా ఖర్చు చేయకుండా జాగ్రత్తగా పొదుపుగా వినియోగించుకోవాలని విద్యుత్ ఆవశ్యకత ఎంతైనా ఉంది శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. కందుకూరు డివిజనల్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ వీరయ్య డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్ విజయబాబు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ వెంకటరామయ్య అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు టౌన్ ఏ ఈ నరసింహం, కందుకూరు డివిజనల్ సిబ్బంది అకౌంట్ స్టాప్ పాల్గొన్నారు.

## కబ్జాదారుల బారి నుంచి ప్లాట్లను కాపాడాలంటూ నిరసన...

**- కొర్రెముల సర్వే నెంబరు 715 లో బాధితులు ఆందోళన...**

**- న్యాయం చేకూర్చాలని డిమాండ్**

**- పోలీసులకు, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు**







**తెలంగాణ వీణ/ఘట్కేసర్:** ఘట్కేసర్ మండలం కొర్రెముల రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు 715లోని తమ ప్లాట్లను కబ్జా చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ బాధితులు ఆందోళన చేపట్టారు. తమ ప్లాట్లను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ బింగి యాదమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం తమ స్థలంవద్ద ధర్నా నిర్వహించారు. సాదత్అలిగూడ గ్రామపరిధిలోని తమ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమణకు గురి చేస్తు బెదిరింపులకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1997లో సర్వే నుంబరు 715లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్నామనీ, అయితే ఇక్కడి భూములకు డిమాండ్ పెరగడంతో తమ ప్లాట్లను ఆక్రమించుకుంటున్నారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే భయాందోళనకు గురిచేస్తూ, దాడులకు పాల్పడుతున్నారనీ తమ ప్లాట్లను తమకు దక్కెలా తగిన న్యాయాం చేకూర్చాలంటూ గ్రామ కార్యదర్శికి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. అధికార పార్టీని అడ్డంపెట్టుకుని తమకు అన్యాయం చేయాలని చూస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా చేపట్టిన గోడలను కూల్చివేసి తమ ప్లాట్లను తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తమ ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. శంకర్, లక్ష్మణ్, పవన్ కళ్యాణ్, ప్రభాకర్ రెడ్డి, నారీ, సూర్ణం రాజేష్, నిళినిలతో పాటు పలువురు బాధితులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్‌లో దోమల నివారణకై ఫాగింగ్‌తో మందు కొట్టించిన కార్పొరేటర్ ఎండి పురాన్



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్,21వ డివిజన్ ప్రాంతంలోని ఎల్బీనగర్, తిలక్ రోడ్, వివిధ విధులలో దోమల నివారణ చర్యల కొరకు సోమవారం డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ ఫురా?న్ హమ్మద్ అధ్వర్యంలో బల్దియా సిబ్బందితో కలిసి డివిజన్ బస్తీ లలో హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పలు కాలనీలలో వీధులలో డివిజన్ పరిధిలోని ఇప్పటికే దోమల నివారణ ఒక ఫాగింగ్ గత నెల క్రితం మిషన్ తో చేయించడం జరిగింది మరో వాకింగ్ మిషన్ తో దోమల నివారణ కై ప్రతి ఒక్క డివిజన్ లో ఈ ఫాగింగ్ మిషన్ నిరంతరం పనిచేస్తున్నాయన్నారు ప్రజలు కూడా దోమల నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చూడాలని తమ చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు, దోమల మందు పిచికారి ప్రతి వారానికి ఒకసారి ఫాగింగ్ కార్యక్రమం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు వీటితోపాటు వీధిలో కాలనీలో మురుగుతీత పనులు చేపట్టి పారిశుద్ధ పనులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు ముఖ్యంగా డివిజన్ లో మురికివాడాలపై ప్రత్యేక దృష్టి సారించి మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ పచ్చకామెర్లు తదితర రోగాల బారిన ప్రజలు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు అలాగే కుళాయిల్లో బురద నీరు కాకుండా స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జూపాక అనిల్ కన్నబోయిన ప్రదీప్ కుమార్ బల్దియా కార్మికుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాములోరి అక్షింతలు మల్కాజిగిరికి...





**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ మందిరం నుంచి పూజలు అందుకుని వచ్చిన అక్షింతలు ఇంటింటికి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మల్కాజిగిరి లోని పలు దేవాలయాలకు అక్షింతలు చేరుకున్నాయి, మల్కాజిగిరిలోని వివిధ దేవాలయాల్లో పూజలు అందుకుని మల్కాజిగిరి ప్రజలకు ఇంటింటికి అయోధ్య శ్రీరామ మందిర అక్షింతలు చీరలు ఉన్నాయి. సోమవారం ఉప్పరగూడలోని రామాలయానికి రాములోరి అక్షింతలు చేరాయి. ఈ అక్షింతలు డిసెంబర్ 30 వరకు సంజయ్ నగర్ కాలనీ ఉప్పరగూడ లోని రామాలయంలో ఉంటాయనీ, భక్తులందరూ ఈ అక్షంతలను దర్శించుకునే విధంగా ఆలయంలో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంజయ్ గాంధీ నగర్ బస్తీ అధ్యక్షులు బాలయ్య ఎల్లన్న రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ పసుల రాంమూర్తి

**- త్వరలో నూతన రాష్ట్ర కమిటీల ఏర్పాటు**





**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ముంబై చైత్య భూమి దగ్గర ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పసుల రాంమూర్తి ముంబై చైత్ర భూమి దగ్గర తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మాల మహానాడు నాయకులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గా డాక్టర్ పసుల రాంమూర్తి ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికయినా డాక్టర్ పసుల రాంమూర్తి మాట్లాడుతు దేశం లో దళితుల సమస్యలు పరిస్కారం కోసం ఉద్యమిస్తా నాని అన్నారు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చైత్య భూమి దగ్గర నేను జాతీయ అధ్యక్షులు గా ఎన్నిక కావడం సంతోషం గా ఉందన్నారు మాలల ఐక్యత కోసం కృషి చేస్తానని అన్నారు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చైత్య భూమి సాక్షి గా డా బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకుపోతనని ప్రతిజ్ఞ చేశారు అనంతరం చైత్య భూమి సందర్శించినారు.ఓబిసి ఎస్సి సంఘాల ప్రతినిధులు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి కి స్వాగతిస్తూ చైత్య భూమి సాక్షి గా శాలువా నీలి కండువా పంచాశిలా కండువాలతో ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమం లో తెలుగు మాల సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సాయన్న ప్రధాన కార్యదర్శి బత్తుల లింగం కర్ణాటక మాల సంఘం నాయకులు రాజేష్ గంగాధర్ ముంబై తెలంగాణ బహుజన పోరం రాష్ట్ర కన్వీనర్ మూల నివాసి మాలజీకాషానేని చంద్రన్న బెస్త నూనె రాములు ముదిరాజ్ కొండేటి గంగాధర్ బొమ్మ రాములు మహారాజ్ సృష్టి మీడియా ఎడిటర్ చింతల లక్ష్మణ్ పద్మశాలి బౌద్ధ ఉపాసాకులు వడ్డీ సూర్య నారాయణ గాయకులు బీమ్ రత్న మాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిధులను రికవరీ చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల గ్రామ పంచాయతీలో గోల్ మాల్ అయిన నిధులను రికవరీ చేయాలని కోరుతూ సీపీఐ చేర్యాల మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సీపీఐ నాయకుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో 2016,17 సంవత్సరంలో రెండు లక్షల 43వేల నూట మూడు రూపాయలు గ్రామపంచాయతీ సంబంధించిన నల్ల బిల్లు, ఇంటి పన్నులకు గోల్ మాల్ జరిగినట్లు నిర్ధారణ జరిగిందని అన్నారు. వాటికి సంబంధించిన డబ్బులను ఇప్పటివరకు రికవరీ చేయలేదని, ఈ విషయాన్ని గతంలో జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఏలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులతో విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కర్నూలు రైల్వే ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు వినతి

**తెలంగాణ వీణ/డోన్ ప్రతినిధి:** వెంకట నాయనీ పల్లి రైల్వే అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి ఆపాలని కర్నూల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కు డోన్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు, (ఏ డి ఈ ఎన్) ఇంజనీర్ అధికారులను కలిసిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి బి. నారాయణ సిపిఐ తిమ్మాపురం శాఖ కార్యదర్శి వి. సురేష్ తిమ్మాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంజమోహన్ కలిశారు. డోన్ మండలం15 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే ప్రధాన రహదారి అయిన డోను గోవర్ధనగిరి రోడ్డు వెంకట నాయన పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైల్వే గేట్ నెంబర్ 164 /ఈ అండర్ ప్లస్ బ్రిడ్జిని ఆపాలని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ ఆధ్వర్యంలో కర్నూల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వ రావుని కలిసి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ వేలాదిమందికి ప్రతిరోజు తిరిగే ప్రధాన రహదారిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్న రైల్వే శాఖ అధికారులు వెంకట్ నాయన పల్లి గ్రామం ప్రజల సభ నిర్వహించకుండా సభ తీర్మానం జరిగినట్లు చెప్పి రైతులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఉండే బ్రిడ్జి నిర్మాణం ఆపాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్దఎత్తునఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

## టూరిజం హెూటల్ స్థల పరిశీలన చేసిన మంత్రి బుగ్గన...

**తెలంగాణ వీణ/బేతంచెర్ల ప్రతినిధి:** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లోలో వెలసిన మద్దిలేటి స్వామి ఆలయంలో నూతనంగా 6 కోట్ల తో నిర్మిస్తున్న టూరిజం హెూ టల్ స్థలాన్ని ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన.రాజేంద్ర నాథ్ రెడ్డి సోమవారం పరిశీలించారు. మద్దిలేటి స్వామి ఆలయంలో 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బుగ్గన. నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి, ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైసిపి నాయకులు బీరవోలు నాగేశ్వరెడ్డి, గూని నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బేతంచెర్ల సీఐ ప్రియతమ్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంగన్వాడి వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన ఎస్‌డిపిఐ

**తెలంగాణ వీణ/నంద్యాల ప్రతినిధి:** అంగన్వాడి వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎస్ డి పి ఐ మద్దతు తెలిపింది. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా( ఎస్ డి పి ఐ) మద్దతు తెలపడం జరిగింది రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తు ఎంతో కష్టపడుతున్న వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు , కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు మరియు వారి న్యాయపరమైన డిమాండ్లు పూర్తి చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రజలకు మభ్యపెట్టడానికి ఉచిత పథకాలు ఇవ్వడానికి మాత్రం కోటాను కోట్ల రూపాయలు అప్పు తెచ్చి సామాన్య ప్రజలపై భారం వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మజీద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి కరీముల్లా కార్యవర్గ సభ్యులు అక్తార్ హుస్సేన్ మరియు ఎస్ డి పి ఐ నాయకులు అన్సర్ , రఫీ పాల్గొన్నారు.



## బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల వద్ద భద్రత పెంపు



**తెలంగాణ వీణ/డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, కేదారినాథ్ ఆలయాల వద్ద సోమవారం ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ ( ఐటిబిపి ) దళాలతో భద్రత మరింత పెంచి పటిష్టం చేశారు. శీతాకాలం కావడంతో భక్తుల దర్శనం ఆపివేసి ఆలయాలను మూసివేసినప్పటికీ, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున నిత్తం ప్రజల రాకపోకలు జరుగుతున్నాయని ఆలయాల కమిటీ మీడియా ఇన్‌ఛార్జి హరీష్ గౌడ్ చెప్పారు. గత ఏడాది కేదారినాథ్ ఆలయానికి బంగారు రేకులను అమర్చడమైందని తెలిపారు. వీటన్నిటి దృష్టా భద్రత పెంచినట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ అజేంద్ర అజయ్ వెల్లడించారు.

## గర్ల్‌ఫ్రెండ్‌పై కారు పోనిచ్చిన కేసు... నిందితునికి బెయిల్





**తెలంగాణ వీణ/థానే :** థానేకు చెందిన గర్ల్ ఫ్రెండ్ ప్రియాసింగ్‌ను కారుతో తొక్కించి తీవ్రంగా గాయపర్చిన సంఘటనలో నిందితుడు అశ్వజిత్ గైక్వాడ్‌కు సోమవారం బెయిల్ మంజూరైంది. మహారాష్ట్ర సీనియర్ బ్యూరోక్రాట్ కుమారుడైన గైక్వాడ్ తోపాటు, ఆయన ఇద్దరుస్నేహితులు రోమిల్‌పాటిల్, సాగర్ షిండేలకు రూ. 15,000 పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. గైక్వాడ్‌తో కొన్నాళ్లు సహజీవనం చేసిన ప్రియాసింగ్ డిసెంబర్ 11న అశ్వజిత్ తనపై దౌర్జన్యం చేయడమే కాక, తన కాళ్లపై కారుతో తొక్కించి పారిపోయాడని ప్రియాసింగ్ ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను గైక్వాడ్, ఆయన కుటుంబీకులు కొట్టి పారేశారు. ఈ సంఘటన పూర్తిగా తన నుంచి డబ్బుగుంజడానికి చేస్తున్న ప్రయత్నమేనని గైక్వాడ్ పేర్కొన్నాడు.

## పోస్టాఫీస్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** 125 ఏళ్ల నాటి పాత భారత పోస్టాఫీస్ చట్టాన్ని రద్దు చేసి సవరించిన సరళీకృత పోస్టాఫీస్ బిల్లుకు పార్లమెంట్ సోమవారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు సంబంధించిన కార్యనిర్వాహక ప్రక్రియను, భారత పోస్టాఫీస్ వ్యవస్థ పరిణామాన్ని కొత్త బిల్లు ద్వారా సరళీకృతం చేశారు. పౌర కేంద్రీకృత సర్వీస్ నెట్‌వర్క్‌గా సవరించారు. పోస్టాఫీస్ బిల్లు 2023ను రాజ్యసభ డిసెంబర్ 4న ఆమోదించింది. పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై సభ్యుల నిరసనల మధ్య లోక్‌సభ స్వల్ప చర్చల మధ్య డిసెంబర్ 13న ఆమోదించింది.

## నాలుగేళ్లలో ఐటి రూ.5095 కోట్ల ఆస్తులు స్వాధీనం

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** ఆదాయ పన్నుశాఖ గత నాలుగేళ్లలో 2980 గ్రూపులపై దాడులు చేసి రూ. 5095.45 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుందని పార్లమెంట్ సోమవారం వెల్లడించింది. 201920లో 984 గ్రూపులపై దాడులు చేసి రూ.1259 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం చేసుకోవడమైందని , 202021లో 569 గ్రూపులను సోదా చేసి రూ. 881 కోట్ల విలువైన ఆస్తులు, 202223లో 741 గ్రూపులపై దాడులు చేసి రూ. 1765.56 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం చేసుకోవడమైందని కేంద్ర ఆర్థిక సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు తెలియజేశారు.



# ఆ కార్లను దేశంలోకి అనుమతించబోం: గడ్కరీ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** దేశం లోని డ్రైవర్ల ఉద్యోగాల భద్రత దృష్టా డ్రైవర్‌లెస్ కార్లను దేశం లోకి ఎప్పటికీ అనుమతించబోమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఐఐఎం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి గడ్కరీ రోడ్డు భద్రతా సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైవర్‌లెస్ కార్లను దేశం లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అదే విధంగా కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌ల ఏర్పాటు, రోడ్లపై బ్లాక్ స్పాట్‌ల తొలగింపు , వంటి చర్యలతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించామని చెప్పారు. ప్రజామౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి, అధునాతన సాంకేతిక



పరిజ్ఞానాన్ని వినియోగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. హైడ్రొజన్‌ను భవిష్యత్తు ఇంధనంగా గడ్కరీ అభివర్ణించారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ , జాతీయ రహదారులపై మూలధన వ్యయం 201314లో రూ. 51 వేల కోట్లు ఉండగా, 202223లో రూ.2.40 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. 201314 లో రోడ్డు రవాణా మంత్రిత్వశాఖకు బడ్జెట్ కేటాయింపులు రూ. 31, 130 కోట్లు కాగా, 202324 నాటికి ఇది రూ.2,70, 435 కోట్లకు పెరిగిందని మంత్రి తెలిపారు.

## 'ధారవి' పునరాభివృద్ధి యత్నం ముంబైకి మంచిది కాదు: ఉద్ధవ్ థాక్రే విమర్శ



**తెలంగాణ వీణ/నాగ్‌పూర్ :** ధారవి మురికి వాడను తిరిగి అభివృద్ధి చేయాలని నిర్ణయించడం ముంబైకి లేదా మహారాష్ట్రకు మంచిది కాదని శివసేన (యుబిటి) నేత ఉద్ధవ్ థాక్రే సోమవారం విమర్శించారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా బీజేపీ శనివారం పిలుపునివ్వడం కేవలం సెటిల్‌మెంట్ మోర్చా (డబ్బులు వసూలు ఆందోళన) గా ఎద్దేవా చేశారు. ధారవి పునరాభివృద్ధి ప్రాజెక్టుకు ప్రయత్నించడం అదానీ గ్రూప్‌కు ప్రయోజనం కలిగించడానికే అని శివసేన (యుబిటి)తోపాటు కాంగ్రెస్, ఎన్‌సిపి కూడా తీవ్రంగా విమర్శించాయి. ఈప్రాజెక్టు చేపట్టడానికి అదానీ టెండర్ వేశారు. అయితే డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ శనివారం మోర్చా పిలుపు ధారవికి చెందిన వారు కారని, ఇతరప్రాంతాల వారని వివరించారు. మరాఠా కోటా గురించి థాక్రే మాట్లాడుతూ ఇతర వర్గాల ప్రయోజనాలపై ఈ ప్రభావం పడకుండా మరాఠా రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.మంత్రి, సీనియర్ బీజేపీ నేత గిరీష్ మహాజన్‌తో గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం సహచరుడు సలీమ్‌కుత్తాతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు చేయడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్ )ను ఏర్పాటు చేయాలని థాక్రే డిమాండ్ చేశారు. మహాజన్‌కు ఫడ్నవీస్ క్లీన్‌చిట్ ఇచ్చారని ఆరోపించారు. సూరత్ డైమండ్ కాంప్లెక్సును ప్రధాని మోడీ ప్రారంభించడంపై వ్యాఖ్యానిస్తూ ముంబై నుంచి వాణిజ్యాన్ని గుజరాత్‌కు తరలించడంపై ఆక్షేపించారు.

## తీవ్ర అనారోగ్యంతో కరాచీ ఆసుపత్రిలో దావూద్ ఇబ్రహిం

**- విష ప్రయోగం జరిగిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం**



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** తీవ్రమైన అనారోగ్యంతో అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహిం పాకిస్తాన్‌లోని కరాచీలోగల ఒక ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నట్లు సోమవారం వర్గాలు వెల్లడించాయి. అయితే దావూద్ ఇబ్రబ్రహింపై విషప్రయోగం జరిగిందంటూ సోషల్ మీడియాలో అనేక కథనాలు వెలువడ్డాయి. కాని ఈ వార్తలను దావూద్‌కు చెందిన సన్నిహిత వర్గాలు ధ్రువీకరించలేదు. రెండు రోజుల క్రితం దావూద్ ఇబ్రహిం ఆసుపత్రిలో చేరినట్లు వర్గాలు చెప్పాయి. ఆసుపత్రిలో గట్టి భద్రత మధ్య అతనికి చికిత్స జరుగుతోందని వారు తెలిపారు.మొత్తం అంతస్తులో అతనొక్కడే రోగి అని వారు చెప్పారు. ఆసుపత్రి సిబ్బంది, దావూద్ సన్నిహిత కుటుంబ సభ్యులకు మాత్రమే ఆ అంతస్తు లోపలకు ప్రవేశం ఉందని వారు వివరించారు. దావూద్ బంధువులైన అలీషా పార్కర్, సాజిద్ వాగ్లే నుంచి అతని చికిత్సకు సంబంధించిన మరింత సమాచారాన్ని పొందేందుకు ముంబై పోలీసులు ప్రయత్నిస్తున్నారు.ఇలా ఉండగా దావూద్ ఇబ్రహిం రెండవ పెళ్లి చేసుకుని కరాచీలోనే ఉంటున్నాడని దావూద్ సోదరి హసీనా పార్కర్ కుమారుడు ఈ ఏడాది జనవరిలో జాతీయ భద్రతా సంస్థ(ఎన్‌ఐఎ) అధికారులకు వెల్లడించాడు. పాకిస్తాన్‌లోని కరాచీ విమానాశ్రయం దావూద్ అనుచరుల అధీనంలో ఉన్నట్లు ఎన్‌ఐఎ దావూద్‌పై దాఖలు చేసిన తన చార్జిషీట్‌లో పేర్కొంది.

## లద్దాక్‌లో భూకంపం

**తెలంగాణ వీణ/జమ్ము :** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాక్‌లోని కార్గిల్‌లో సోమవారం మధ్యాహ్నం 3.48 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రత నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలియజేసింది. 10 కిమీ లోతున ఈ ప్రకంపన కేంద్రీ కృతమైందని తెలిపింది. ఈ ప్రకంపనలు పాకిస్థాన్ లోని ఇస్లామాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో కనిపించాయి.



## 2024 ఎన్నికల తర్వాతే ప్రధాని అభ్యర్థి నిర్ణయం : మమతా బెనర్జీ



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :**ా2024 లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాతనే ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడమవుతుందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెల్లడించారు. ఇండియా కూటమి సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీలో ఉన్న మమతాబెనర్జీ మీడియాతో సోమవారం మాట్లాడారు. సీట్ల సర్దుబాటుతోసహా అన్ని అంశాలు ఈ సమావేశంలో పరిష్కారమవుతాయని, బీజేపీని ఓడించడమే లక్షంగా ముందుకు వెళ్తామని ఆమె దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్‌లో మూడు మార్గాల పొత్తు తమ టిఎంసి, కాంగ్రెస్, వామపక్ష పార్టీ మధ్య సాధ్యమేనని ప్రకటించారు. "బీజేపీ బలంగా లేదు.మేం బలహీనంగా ఉన్నాం. దీన్ని అధిగమించడానికి తాము సమైక్యంగా పనిచేయవలసి ఉంది" అని చెప్పారు. బీజేపీ తన పలుకుబడిని ముఖ్యంగా హిందీ బెల్టులో పెంచుకుందని ప్రశ్నించగా, తాను హిందీ బెల్టు, ఇతర ప్రాంతాలు అన్న విచక్షణ చూపించబోనని చెప్పారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఎంపీల సస్పెన్షన్‌పై మాట్లాడుతూ బీజేపీ భయపడుతున్నట్టు దీని ద్వారా తెలుస్తోందన్నారు. రెండు రాష్ట్రాల్లో విజయం సాధించినందుకు వారు (బీజేపీ ) నిర్లక్షంగా ఉన్నారా అన్న ప్రశ్నకు "వారు భయపడుతున్నారు.అందుకే సస్పెండ్ చేశారని సమాధానం ఇచ్చారు. మెజార్టీ ఉన్నా వారు భయపడుతున్నారు. ప్రజల గొంతుకను అణచివేస్తున్నారు. మొత్తం పార్లమెంటునే వారు సస్పెండ్ చేయగలరు. సభను నడిపే నైతికత వారికి లేదు " అని మమత విమర్శించారు. బహిష్కరణకు గురైన ఎంపి మహువా మొయిత్రాకు మమతాబెనర్జీ పూర్తి మద్దతు ప్రకటించారు. ఆమె క్రిష్ణానగర్ సీటుపై పార్లమెంటరీ పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. మూడోసారి మోడీ అధికారాన్ని చేపడతారని బీజేపీ వాదిస్తోందనగా, అది సాధ్యం కాదని మమత పేర్కొన్నారు.

## మోడీ నియంతృత్వ పాలనకు ఇది పరాకాష్ఠ

**- విపక్ష ఎంపీల సస్పెన్షన్‌పై ఖర్గే ఆగ్రహం**



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలు పతాక స్థాయికి చేరుకున్నాయని, అసమ్మతిని అణచివేసి చర్చలు లేకుండానే ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. సోమవారం 33 మంది ప్రతిపక్ష ఎంపీలు సస్పెన్షన్‌కు గురైన వెంటనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందిస్తూ ఈ నియంతృత్వ ప్రభుత్వం అన్ని ప్రజాస్వామిక నిబంధనలను చెత్తబట్టులో పడేసి పార్లమెంట్‌కు జవాబుదారీతనాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు.మొదట చొరబాటుదారులు పార్లమెంట్‌పై దాడి చేశారు. తరువాత మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌పైన, ప్రజాస్వామ్యంపైన దాడి చేసింది. 47 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం ద్వారా ఈ నియంతృత్వ మోడీ ప్రభుత్వం అన్ని ప్రజాస్వామిక నిబంధనలను చెత్తబుట్టలో పడేసింది అని ఎక్స్(పూర్వ ట్విట్టర్)లో రాసిన పోస్ట్‌లో ఖర్గే ఆరోపించారు. ఇదివరకే 13 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాము రెండు న్యాయబద్ధమైన డిమాండ్లను మాత్రమే ముందుకు తెస్తున్నామని ఖర్గే తెలిపారు. క్షమించవీలులేని పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై కేంద్ర హోం మంత్రి పార్లమెంట్ ఉభయ సభలలో ఒక ప్రకటన చేయాలని, అదే అంశంపై పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాలని ఆయన తమ డిమాండ్లను వివరించారు. ప్రధాన మంత్రి ఒక వార్తాపత్రికకు ఇంటర్వ్యూ ఇస్తారని, కేంద్ర హోం మంత్రి టివి ఛానళ్లలతో మాట్లాడతారని, కాని భారత ప్రజలు ప్రాతినిధ్యం వహించే పార్లమెంట్‌కు మాత్రం వారు జవాబుదారీ కారని ఖర్గే వ్యాఖ్యానించారు. ఇక ప్రతిపక్షం లేని పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం పెండింగ్ బిల్లులన్నిటినీ ఎటువంటి చర్చ లేకుండా విచ్చలవిడిగా ఆమోదించుకోవచ్చని, అసమ్మతిని అణచివేయవచ్చని రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడైన ఖర్గే విమర్శించారు.



## 300 కాదు అక్రమ నిర్మాణాలను మొత్తం కుల్చండి.. పరికి చెరువును కాపాడండి

**- ప్రజావాణిలో సీపీఐ ఫిర్యాదు**



**తెలంగాణ వీణ/కుతాబుల్లాపూర్:** మండలం లోని గాజులరామరం లో శనివారం నాడు సర్వే నెంబర్ 342,326,307 లో 300 అక్రమ ఇండ్లను కూల్చివేసి చేతులు దులుపుకోకుండా,నాడు మునిసిపల్ సెక్రెటరీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం 3000 అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యాలని ప్రజావాణిలో పిర్యాదు చేసారు. అదే విదంగా 2022 అక్టోబర్ 20 నెలలో సర్వే నెంబర్ 329 పినాకిల్ స్థలంలో నేటి సీపీఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు గారు పేద ప్రజలతో తాత్కాలిక గుడిసెలు వేస్తే అప్పటి రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు సీపీఐ నాయకులను అరెస్ట్ చేసి ప్రజలను ఖాళీ చేయించి ప్రభుత్వ భూమిని కాపడుతామని చెప్పారని, అలాంటిది నేడు కబ్జాదారులు ఇండ్లు ఎలా కట్టారని,వాటికి ఇంటి నెంబర్, కరెంట్ మీటర్లు, కొన్నింటికి పట్టాలు ఎలా ఇచ్చారని,అలా చేసిన అధికారులను సస్పెండ్ చెయ్యాలని పిర్యాదు చేసారు. అలాగే జగతగిరిగుట్ట, లెనిన్ నగర్,మహాదేవాపురం,ఆల్విన్ కాలనీ కి విస్తరించి ఉన్న పరికి చెరువు ను పూడ్చి బస్తీలు ఏర్పాటు చేశారని,పరికి చెరువు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని వెంటనే వాటిని కాపాడాలని కోరారు. జగతగిరిగుట్ట సర్వే నెంబర్ 348/1లో దేవాదాయ భూమి లో అనాధ ఆశ్రమం పక్కన ,రాజీవ్ గృహ కల్ప లో,పోలీస్ స్టేషన్ ఎదురుగా,భూదేవి హిల్స్ లో కూడా ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని కావున పై ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా నాయకులు హరినాథ్ రావ్, కిషన్,శ్రీనివాస్, ప్రవీణ్,వి.శ్రీనివాస్ మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, మండల నాయకులు ఇమామ్, రాజు,ఐలయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**- అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని చెప్పారు. దరఖాస్తులను ఎండార్స్ చేసి ఆయా శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం సిఫార్సు చేసినట్టు చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని ఇలా ఉన్నాయి. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గడ్డం శకుంతల తనకు14 వ వార్డు లిస్టులో డబల్ బెడ్ రూమ్ మంజూరు అయినదని ఎన్నిసార్లు అధికారులను కలిసిన ఇస్తామని రేపు మాపు అంటూ కాలం వెలబుస్తున్నారని తమయందు దయతో కొత్తగూడెం పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. పాతూరు గ్రామం మర్కోడు గ్రామ పంచాయతీ నుండి కొమరారం బాయక్క తనకు 9.3 గంటల వ్యవసాయ భూమి (ఆర్.ఎ ఫ్ పట్టా ) కలదని సుమారు ఐదు సంవత్సరాల క్రితం తనకు రైతుబంధు మంజూరైనదని తన అకౌంట్లో డబ్బులు జమ అయినదని కానీ అదనంగా 2000 నాకు చెక్కులో ఎక్కువ ఉన్నాయని సరిచేసి తిరిగి ఇస్తామని చెప్పి వ్యవసాయ అధికారులు తీసుకుని వెళ్లారు కానీ ఇప్పటివరకు చెక్కు డబ్బులు గానీ మరో విడత రైతు బంధు పథకానికి సంబంధించి డబ్బు తనుకు అందలేదని దయతో తనకు రావలసిన రైతుబంధు బకాయిలతో సహా ఇప్పించగలరని వేడుకుంది. బట్టు కృష్ణ కరకగూడెం వాస్తవ్యులు తాను గత మార్చ్ నెలలో కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల బానోజీ తండా ప్రాథమిక పాఠశాలల యందు మన ఊరు మన బడిలో మేజర్ అండ్ మైనర్ కార్యక్రమం కింద సుమారు 6 లక్షల రూపాయలు వెచ్చించి కాంట్రాక్టు పనులు చేయించినట్లు, ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి బయట వడ్డీలకు పెట్టుబడి డబ్బులు తెచ్చి పనులు పూర్తి చేశానని తెలిపారు. పూర్తి అయినప్పటినుండి నేటి వరకు ఒక రూపాయి కూడా బిల్లు జమ కాలేదని, దయతో తనకు రావలసిన బిల్లులు ఇప్పించ గలరని కోరారు.పాల్వంచ మండలం ఒడ్డుగూడెం గ్రామస్తురాలు ధనలక్ష్మి తనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల రెవెన్యూ గ్రామము లో 1-34 కుంటల వారసతో పట్టా భూమి కలదని అట్టి భూమికి రెవెన్యూ శాఖ భూమి రికార్డుల ప్రకారము 1-బి నమూనా (ఆర్ఓఆర్)కూడా వచ్చినదని 2020 లోనే తనకు పట్టా కావాల్సి ఉన్నదని కానీ అనారోగ్య కారణాలవల్ల తాను పట్టా చేయించుకోలేకపోయినానని దయతో తనకు టీఎస్ పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మూడ్ లచ్చు పెద్ద తండ మాచినపేట జూలూరుపాడు మండలం వాస్తవ్యులు తాను వికలాంగుడనని బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్నానని బిఏ బిఈడి చదివి ఉన్నానని ఎటువంటి ఉద్యోగం రాక ఇబ్బందులు పడుతున్నానని తనకు వికలాంగుల కోట కింద అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరారు. డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి - ప్రజావాణి కి 180 ఆర్జీలు**



**తెలంగాణ వీణ/మేడ్చల్ కలెక్టరేట్:** ప్రజావాణి ధరఖాస్తులను సమన్వయంతో అధికారులు వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 180 ధరఖాస్తులను జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏర్పడిన ఐదు రోజులోనే మహిళలకు పెద్దపీట

**- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించాం... - రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సదుపాయం 10 లక్షల వరకు పెంచాం... - మంగపేట మండలం నుండి శబరిమలై వెళ్లి వస్తూ తేనె జిల్లాలో ప్రమాదానికి గురి అయి - చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా... - చనిపోయిన కుటుంబాలకు అండగా నేను ఉంటా అని హామీ.. - వారి పోస్టుమార్టం ఖర్చులు, వారి బాడీలను వారి ఇంటికి తీసుకువచ్చే బాధ్యత నాది: సీతక్క...**



**తెలంగాణ వీణ/ములుగు:** ప్రధాన కేంద్రాలుగా మార్చడం వల్ల నాలుగు వేల కేంద్రాల మినీ అంగన్వాడీ టీచర్ల వేతనం పెరగడం, 14000 మంది హెల్పర్ల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని సమావేశంలో మాట్లాడిన సీతక్క.. సోమవారం ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన ఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయాలు మరియు ఉపకరణాల పంపిణీ, అంగన్వాడీ సెంటర్లకు స్టోరేజ్ టేబుల్ మరియు బిందెల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి సీతక్క విచ్చేసి కాంగ్రెస్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత చేకూరుతుందని అన్నారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీ మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చినం అని నాలుగు వేల మినీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలుగా మారడమే వలన 14000 మందికి ఉద్యోగ ఉపాధి అవక్షం కలిగిందని అన్నారు. అలాగే మినీ కేంద్రాల టీచర్ల వేతనం కూడా పెరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన ఐదు రోజుల వ్యవధిలోనే తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదినోత్సవం సందర్భంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సదుపాయం 10 లక్షలకు పెంపు చేసినం అని అన్నారు. ప్రభుత్వంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే దివ్యాంగులకు సహాయాలు, ఉపకరణాలు అందిస్తామని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించి, బిడ్డ మరియు తల్లి ఆరోగ్యం క్షీణించకుండా తగు చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల ప్రేమ, అభిమానం వెలకట్టలేనివి అని వారికి రుణపడి ఉంటా అని అన్నారు.

## రైటర్ బస్తీలో బెల్ట్ షాపుల జోరు!

**- మద్యం మత్తులో యువత - ఆందోళన చెందుతున్న మహిళలు - రోడ్డుకు అడ్డంగా బండ్లు పెట్టి యువకులు హల్చల్ - ఇండ్ల ముందు కాళీ మద్యం బాటిల్స్ దర్శనం**






**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. మద్యం అందుబాటులో ఉండడం వల్ల కొంతమంది యువకులు మద్యం సేవించి ఇండ్ల ముందు గుంపులుగా ఉండి ఇతరులకు అసౌకర్యం కలిగించడంతో పాటుగా ముఖ్యంగా మహిళలు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. ఆదివారం రాత్రి ఒక యువకుడు మద్యం మత్తులో ఉండి వీధుల్లో బాంబులు కాలుస్తూ అసౌకర్యం కల్పించడం పట్ల నివాస కుటుంబాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఇద్దరు ముగ్గురు యువకులు రోడ్డుకు అడ్డంగా బండ్లను నిలుపుదల చేయడం వల్ల రాకపోకలు సాగించే వారికి ఇబ్బందికరంగా మారింది. మద్యం సేవించిన అనంతరం ఇతర ఇండ్ల ముందు ఖాళీ మద్యం బాటిల్స్ పడేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో ఒకరిద్దరి మద్యం మత్తులో ఉండి అదే కాలనీలో ఉంటున్న ఒక వ్యక్తిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన విషయం తెలిసింది. ఈ సంఘటనపై ఆ వ్యక్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేయడం జరిగింది. అయినప్పటికీ ఆకతాయి యువకులలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

**రైటర్ బస్తీలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి..**

రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో ఈ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ ఉండేదని ఇటీవల కాలంలో పెట్రోలింగ్ కనబడడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి 31వ వార్డు రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో సాయంత్రం సమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

## కెమెరామెన్ ఫోటో గ్రాఫర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** జిల్లా పౌర సంబంధాల అధికారి భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో వీడియో కెమెరామెన్, ఫోటో గ్రాఫర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో వీడియో కెమెరామెన్, ఫోటో గ్రాఫర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 31, 2024 వరకు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేయడానికి నియామకం చేస్తున్నట్లు చెప్పారు. నెలకు రూ 27,130 వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా నూతన కలెక్టరేట్ లోని ఎస్ 27 జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో దరఖాస్తులను ఈ నెల 21 వ తేదీలోగా పంపించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. వీడియో గ్రాఫర్ పోస్టు ఒకటికి విధ్యార్హతలు డిప్లొమా ఇన్ సినిమా ఫోటో గ్రఫీ, తెలంగాణ లేదా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా సాంకేతిక విద్య శిక్షణ పొందిన అభ్యర్థులు లేదా గుర్తింపు పొందిన యునివర్సిటీతత్సమాన విద్యార్హత్ సాధించిన అభ్యర్థులు, ఫోటోగ్రాఫర్ ఒకటికి 10వ తరగతి ఉత్తీర్ణత ప్రముఖ ఫోటో స్టూడియోలో పని చేసినట్లు 5 సంవత్సరాలు అనుభవం కలిగిన ధ్రువీకరణ పత్రం ఉండాలని పేర్కొన్నారు.

## భళా చిన్నారుల అద్భుత మేధస్సు




**తెలంగాణ వీణ/కాప్రా:** మల్లాపూర్‌లోని యాపిల్ ప్లే స్కూల్ విద్యార్థులు ప్రాజెక్ట్ గ్యాలరీ ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో ఎల్ కేజీ, ఫస్ట్ క్లాస్ విద్యార్థులు తమ ప్రాజెక్ట్ ఆకృత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. చిన్నారుల నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అణచివేస్తాం: రాచకొండ సీపీ సుధీర్ బాబు

**- యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి**



**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడలోని జివిస్ఐ ఆడిటోరియంలో ఎన్డిపిఎస్ కేసుల ప్రొసీజరల్ ఎక్సలెన్స్ సెమినార్ మరియు వర్క్ షాప్ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పై స్థాయి అధికారులకు నిషేధిత డ్రగ్స్ కేసుల విచారణకు ఉపకరించే హ్యాండ్ బుక్ మాన్యువల్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిది అని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా , వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద క్రమం తప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎస్ఓటి బృందాలు , ఏర్పాటు చేసి , ఆపరేషన్ల ద్వారా ఎన్నో గంజాయి, ఓపియం, హెరాయిన్ వంటి ఇతర నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారిపై పిడి యాక్టు కేసులు నమోదు చేయాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. నిషేధిత డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. మల్కాజిగిరి డీసీపీ డి.జానకి, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ , ఎస్ఓటి డీసీపీ గిరిధర్ , ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ, , ఎస్ఓటి డీసీపీ మురళీధర్ ,కుషాయి గూడ అడిషనల్ డీసీపీ వెంకట్ రమణ, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఘన సన్మానం..

**తెలంగాణవీణ/కాప్రా:** ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ రావు , కన్వీనర్ గంధం నాగేశ్వరరావు గార్ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు డివిజన్ ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతయ్య, వేల్పుల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కటారి భాస్కర్, యు శ్రీనివాస్ రాజాబాబు, నవీన్, వెంకన్న, రాజు, నానాజీ, గడ్డం శ్రీనివాస్, కునా మహేష్ లు ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఉన్నారు.



## 20న యంఎస్పి, ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా ములుగు మండలం కేంద్రంలో ఎమ్మెస్పీ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఎన్నిక బడుగు బలహీన వర్గాల మంద కృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు ఈ సమావేశానికిఎం ఎస్ పి మరియు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ విచ్చేస్తున్నారు. డిసెంబర్ 20వ తేదీ నాడు 11:30 నిమిషాలకు స్థలం ములుగు ఎస్సీ కాంప్లెక్స్ ములుగు జిల్లా ఎమ్మెస్పి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా పూర్తి కమిటీ నియమించడం జరుగుతున్నది కావున ములుగు జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెస్పీ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై ఈ జిల్లా కమిటీని పూర్తిగ ఎన్నుకోవడం జరుగుతుంది కాబట్టి ములుగు జిల్లాలో ఉన్న తొమ్మిది మండలాలు ములుగు వెంకటాపూర్, గోవిందరావు పేట, తాడ్వాయి, ఏటునాగారం,మంగపేట కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్, మండలాల నాయకులు తామందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పుల్లూరి కరుణాకర్ కోరారు.

## గువ్వల బాలరాజు అరెస్ట్



**తెలంగాణ వీణ/అచ్చంపేట :** మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ లీడర్ గువ్వల బాలరాజును పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసిన గువ్వల బాలరాజు ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఓటమి తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వస్తుండ గా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన కారును అడ్డుకున్న పోలీసులు.. ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు వెల్దండ పోలీస్ స్టేషన్ కు భారీగా తరలి వచ్చారు. స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్నారు. తమ నాయకుడి అరెస్టు అక్రమమని, గువ్వల బాలరాజును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నినాదాలు చేస్తూ స్టేషన్ ముందు బైఠాయించారు. కాంగ్రెస్ తమ నాయకుడిని వేధిస్తోందని, కావాలనే ఆయనను అరెస్టు చేయించిందని మండిపడ్డారు.

## ములుగులోని దళిత బంధు లబ్ధిదారులకు ఇవ్వాలి

**- ఎడీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పరికి శ్రీనివాస్**



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు నియోజక వర్గంలో నిరు పేద వర్గాల దళితుల కోసం అన్నాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ములుగు నియోజక వర్గం దళితులకు 1100 వందల లబ్ధిదారులను ములుగు జిల్లా ఉన్నత అధికారులు గ్రామ సరేయ్ నుండి లబ్ధిదారులుగా ఎంపోక చేసినారు. కానీ గత నెలలో ఎన్నికల్ల కొడ్ రావటం వలన దళిత బందు స్కి ఉన్నత అధికారులు నిలుపుదల చేసినారు. ఇట్టి లబ్ధిదారులకు వెంటనే దళిత బందు ఇవ్వాలని ఎ.డీ.ఎస్.ఎస్ రాష్ట్ర వర్కంగ్ ప్రసిడెంట్ పరికి శ్రీనివాస్ ఉన్నతధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దళిత బందు లబ్ధిదారులకు ఈ స్కిం ఇవ్వని యెడల ములుగు జిల్లలో లబ్ధిదారులచే అందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.డి.ఎస్.ఎస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కోయాలా నర్సింహారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన సంద్రోహరంగా మారిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్యాంప్ కార్యాలయం

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయం నందు ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ముగించుకొని క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే అర్ నాగరాజు కి శుభాకాంక్షలు తెలియజేసినందుకు పోలీస్ అధకారులు, ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు టిఎన్జీవోస్ సంఘాలు మిత్రపక్షమైన సిపిఐ , టీడీపీ నాయకులు మండల గ్రామాల నుంచి తండోప తండాలుగా తరలి రావడం జరిగింది.



# కుటుంబ సమేతంగా రామప్ప రామలింగేశ్వర దేవాలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

**- రామప్పను పర్యాటక కేంద్రంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం: మంత్రి సీతక్క**







**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు జిల్లా వేంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామంలో శ్రీ రామప్ప రామలింగేశ్వర దేవాలయంలో కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్కఈ సందర్భంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన దేవాలయ అర్చకులు అనంతరం సీతక్క మాట్లాడుతూ ఇటీవలే కాలంలో రామప్పకు ప్రపంచ వారసత్వ గుర్తింపు రావడం జరిగిందని కాకతీయులు నిర్మించిన రామప్ప ఈనాటికీ చెక్కు చెదరకుండాఉందనిఅపురూప శిల్ప సంపదకు ప్రసిద్ధి. కన్ను ఆర్పకుండా చేసే శిల్పాలు, అరుదైన లేత ఎరుపు రాతి నిర్మాణం.. శాండ్‌బాక్స్ సాంకేతికత, నీటిలో తేలియా డే రాళ్లతో పైకప్పు నిర్మాణం.. వంటి ఎన్నో ప్రత్యేకతలు రామప్ప సొంతం అని రామప్ప ను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తామని కాకతీయ రాజులు గా సమ్మక్క సారలమ్మ పాలనలో రామప్ప లాంటి నిర్మాణాలు జరిగాయి అనికాకతీయులు ఎక్కడ ఉన్నా టెంపుల్ టౌన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు రామప్ప కు యూనొస్కో గుర్తింపుకు కృషి చేసిన ప్రోపెసర్ పాండు రంగ రావు, పాపారావు ల కృషి ఎనలేనిది అని సీతక్క అన్నారు అందరి సహకారంతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్, ఐటిడిఎ పిఓ అంకిత్ ఐఎఎస్ గారితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల జిల్లా మండల గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత



**తెలంగాణ వీణ/ములుగు:** ములుగు పట్టణ కేంద్రం లోని పరికరాల రవి గారి కుమార్తె సౌమ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించింది విషయం తెలుసుకొని ములుగు ఎంపీపీ శ్రీమతి గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ గారి ఆదేశానుసరం గండ్రకోట సుధీర్ యాదవ్ సేవా ఫౌండేషన్ సభ్యులు వెళ్లి సౌమ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థికంగా సహాయం చేయాలానే ఉద్దేశం తో వారికి 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేసి మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎనగందుల వెంకటేష్ శ్రవణ్ సాధిక్ రాజు అజ్మీరా రాజు నాయక్ సతీష్ ప్రదీప్ అంజిత్ సంపత్ సందీప్ రాజు పాల్గొన్నారు.

## సింగరేణి డే ఉత్సవాలకు ఏర్పాట్లు

**- పరిశీలించిన ఏజిఎం పర్సనల్ శ్రీనివాసరావు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిసెంబర్ 23 వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను సోమవారం ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన వేడుకల వేదిక వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్ల గురించి డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిధులకు సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

**- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ములుగు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం**




**తెలంగాణ వీణ/ములుగు:** డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయి, అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాల్సి ఉంది దానికోసం రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మ సమాజ్ పార్టీ కొన్ని సూచనలు చేయదల్చింది. అవి అమలు చేయాలని ఈ క్రింద డిమాండ్లను 1. బస్సులో ఈ మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. 2. నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల కు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదు. 3. ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుంది తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారు ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు ?3,000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేస్తు. ములుగు జిల్లా కలెక్టర్‌కి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ మహారాజ్,కరుణాకర్ మహారాజ్,సాగర్ మహారాజ్,,మాల్యాల మనోహర్,ఓంకార్ మహారాజ్ ,రాజశేఖర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు త్వరలో శుభవార్త

**- ఆర్టీసీ సంస్థపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి: దొంతి మాధవరెడ్డి**

**- ఎమ్మెల్యేను కలిసిన నర్సంపేట డిపో ఉద్యోగులు**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** నర్సంపేటత్వరలో ఆర్టీసీ ఉద్యోగులు శుభవార్త వింటారని సీఎం రేవంత్ రెడ్డి సంస్థపై ప్రత్యేక దృష్టి పెట్టారని స్థానిక నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు సోమవారం ఆర్టీసీ నర్సంపేట డిపో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కలిసి నూతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గెస్ట్ హౌజ్ లో శాలువతో సత్కారం చేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి త్వరలో ఆర్టీసీ ఉద్యోగులు శుభవార్త వింటారని సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను తప్పకుండా నెరవేరుస్తారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆర్టీసీ కార్మికులను ఆదుకునేది పోయి ఒక్క రూపాయి జీతం పెంచకుండా అప్పుల పాలు చేసి అన్యాయం చేశాడని అన్నారు పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ఆర్టీసీని నిర్వీర్యం చేసి ఉద్యోగులను అదో గతి పాలు చేశాడన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ ఉద్యోగులకు అంతా మంచే జరుగుతుందని వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంఛార్జీ తక్కెళ్ళపెల్లి రవీందర్ రావు కందికొండ మోహన్ బొడిగ రాజు రమాబాయి బాదావత్ కాలు మంద రాజు బూర ప్రవీణ్ కుమార్ ఎన్.ఎన్ రావు నర్సయ్య పి ఎన్ స్వామి నామాల అశోక్ రంగయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదికలు అందజేయాలి: అదనపు కలెక్టర్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు అందచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రగతి నివేదికలు అందచేయు అంశంపై అలాగే వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని మండలాల తహసిల్దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించనున్న సందర్భంగా ఆయా శాఖల వారిగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికలు అందచేయాలని చెప్పారు. ఈ నెల 20వ తేదీన కేంద్రప్రభుత్వ పథకాలు అమలుపై ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని చెప్పారు. సమావేశానికి హాజరయ్యే ఆయా శాఖల అధికారులకు సమావేశం నిర్వహణ సమాచారం అందించడం జరిగిందని, తప్పని సరిగా హాజరు కావాలని చెప్పారు. తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ఉన్న ధృవీకరణ పత్రాలు జారీకి చర్యలు చేపట్టాలని చెప్పారు. సర్టిఫికేట్లు కొరకు లబ్దిదారులను కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా పొంగులేటి



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కాంగ్రెస్ ఇన్ చార్జ్ గా రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలు పొంగులేటికి అప్పగించారు.

# ధోనీ నుంచి కరన్ దాకా ఎవరికీ సాధ్యం కాలేదు.. ఈసారైనా ఆ మార్కు దాటేనా..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం నేపథ్యంలో ఈసారి అత్యధిక ధర దక్కించుకోబోయే క్రికెటర్ ఎవరు..? అన్న చర్చ జోరుగా సాగుతున్నది. ఐపీఎల్ విలువ ఇటీవలే 10 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 85 వేల కోట్లు) చేరినా గడిచిన 16 సీజన్లుగా జరుగుతున్న వేలం ప్రక్రియలలో ఇప్పటివరకూ ఒక్క క్రికెటర్ కూడా రూ. 20 కోట్ల మార్కును అందుకోలేదు. గత సీజన్‌లో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కరన్ ఆ విలువకు దగ్గరగా వచ్చాడు. అసలు ఇప్పటివరకూ ఐపీఎల్‌లో సీజన్‌ల వారీగా అత్యధిక ధర దక్కించుకున్న క్రికెటర్ ఎవరు..? రేపటి వేలంలో మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ క్రికెటర్ ఎవరు కానున్నారు..? అన్న వివరాలు మీకోసం..

2008లో మొదలైన ఐపీఎల్‌లో తొలి సీజన్‌లో అత్యధిక ధర దక్కించుకున్న క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ.. 2008లో చెన్నై సూపర్ కింగ్స్ ధోనీని రూ. 9.5 కోట్లతో దక్కించుకుంది. ఆ తర్వాత సీజన్లలో వరుసగా..

- **2009 : కెవిన్ పీటర్సన్ (ఆర్సీబీ), ఆండ్రూ ఫ్లింటాఫ్ - రూ. 9.8 కోట్లు**
- **2010 : షేన్ బాండ్ (కేకేఆర్), కీరన్ పొలార్డ్ (ముంబై) - రూ. 4.8 కోట్లు**
- **2011 : గౌతమ్ గంభీర్ (కేకేఆర్) - రూ. 14.9 కోట్లు**
- **2012 : రవీంద్ర జడేజా (చెన్నై) - రూ. 12.8 కోట్లు**
- **2013 : గ్లెన్ మ్యాక్స్‌వెల్ (ముంబై) - రూ. 6.3 కోట్లు**
- **2014 : యువరాజ్ సింగ్ (ఆర్సీబీ) - రూ. 14 కోట్లు**
- **2015 : యువరాజ్ సింగ్ (ఢిల్లీ) - రూ. 16 కోట్లు**
- **2016 : షేన్ వాట్సన్ (ఆర్సీబీ) - రూ. 9.5 కోట్లు**
- **2017 : బెన్ స్టోక్స్ (పూణె) - రూ. 14.5 కోట్లు**
- **2018 : బెన్ స్టోక్స్ (రాజస్తాన్) - రూ. 12.5 కోట్లు**
- **2019 : జయదేవ్ ఉనద్కత్ (రాజస్తాన్), వరుణ్ చక్రవర్తి (పంజాబ్) - రూ. 8.4 కోట్లు**
- **2020 : పాట్ కమిన్స్ (కేకేఆర్) - రూ. 15.5 కోట్లు**
- **2021 : క్రిస్ మోరిస్ (రాజస్తాన్) - రూ. 16.25 కోట్లు**
- **2022 : ఇషాన్ కిషన్ (ముంబై) - రూ. 15.25 కోట్లు**
- 2023 : సామ్ కరన్ (పంజాబ్) - రూ. 18.50 కోట్లు

### ఇప్పుడెవరు..?

మంగళవారం జరుగబోయే ఐపీఎల్ - 2024 వేలంలో పలువురు విదేశీ క్రికెటర్లకు భారీ ధర పలికే అవకాశముంది. దాదాపు అన్ని జట్లూ బౌలర్ల కోసం చూస్తున్న నేపథ్యంలో ఆసీస్ పేసర్లు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్‌తో పాటు సఫారీ బౌలర్ గెరాల్డ్ కొయెట్జ్ లు జాబితాలో ముందున్నారు. ఫ్రాంచైజీలు ఈ పేసర్లకు ఏ మేరకు ఖర్చు చేస్తాయో చూడాలి. బ్యాటర్లపరంగా చూస్తే ట్రావిస్ హెడ్, రిలీ రూసోలు జాక్‌పాట్ కొట్టే అవకాశం లేకపోలేదు. కివీస్ యువ సంచలనం రచిన్ రవీంద్ర తొలిసారే కోటీశ్వరుడు అవడం పక్కా అన్న వాదనలున్నాయి. భారత్ నుంచి శార్దూల్ ఠాకూర్ పేరు కూడా వినపడుతున్నా గత రెండు సీజన్లలో అతడు ఏమాత్రం ప్రభావం చూపకపోవడంతో అతడిపై ఫ్రాంచైజీలు అంత ఆసక్తి చూపుతాయా..? అన్నది అనుమానమే. పంజాబ్ కింగ్స్ ఇటీవలే వేలానికి వదిలేసిన షారుక్ ఖాన్ కూడా భారీ ధర పలికే అవకాశాలున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఐపీఎల్ వేలం నుంచి తప్పుకున్న ఇంగ్లండ్ లెగ్ స్పిన్నర్.. ఇంగ్లండ్ ప్లేయర్లు ప్లేఆఫ్స్ తర్వాత ఆడరా..?




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలం తెరలేవడానికి కొన్ని గంటల ముందే ఇంగ్లండ్ లెగ్ స్పిన్నర్ రిహాన్ అహ్మద్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ యువ స్పిన్నర్ వేలం నుంచి తప్పుకున్నాడు. అంతర్జాతీయ కమిట్‌మెంట్స్‌తో పాటు వ్యక్తిగత కారణాల రీత్యా రిహాన్.. వేలం నుంచి తప్పుకున్నట్టు సమాచారం. రిహాన్‌తో పాటు మరికొంతమంది స్టార్ ఇంగ్లండ్ ప్లేయర్లు కూడా ప్లేఆఫ్స్ తర్వాత ఆడేది అనుమానంగానే ఉంది. రిహాన్‌తో పాటు బంగ్లాదేశ్ క్రికెటర్లు టస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం కూడా వేలం నుంచి తప్పుకుంటున్నట్టు సమాచారం.ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ తరఫున ఆడే జోస్ బట్లర్, పంజాబ్‌కు ఆడే లియామ్ లివింగ్‌స్టోన్, జానీ బెయిర్ స్టో, సామ్ కరన్‌లతో పాటు లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడుతున్న మార్క్‌వుడ్ కూడా లీగ్ స్టేజ్ వరకే అందుబాటులో ఉంటారని ఐపీఎల్ వర్గాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్ ప్లేయర్లంతా ప్లేఆఫ్స్‌కు ముందే లండన్ విమానం ఎక్కుతారని తెలుస్తున్నది.

## దేశం కంటే మీకు ఐపీఎలే ఎక్కువైందా..? ఆ ఇద్దరిపై దుమ్మెత్తిపోస్తున్న ఆసీస్ మీడియా



మంగళవారం దుబాయ్ వేదికగా జరగాల్సి ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలంలో పాల్గొనేందుకు గాను ఫ్రాంచైజీలతో కలిసిన ఆసీస్ దిగ్గజాలు రికీ పాంటింగ్, ట్రెవర్ బెలిస్‌లపై అక్కడి మీడియా దుమ్మెత్తిపోస్తున్నది. ఆ ఇద్దరికీ దేశం కంటే ఐపీఎలే ఎక్కువైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఆస్ట్రేలియా స్వదేశంలో ప్రస్తుతం పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్ ఆడుతుండగా మరోవైపు బిగ్‌బాష్ లీగ్ కూడా సాగుతోంది. పాంటింగ్.. టెస్టు సిరీస్‌లో కామెంటరీ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉండగా వాటిని మధ్యలోనే వదిలి దుబాయ్ చేరాడు. బెలిస్ కూడా బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్ కోచింగ్ డ్యూటీస్ వదిలేసి వేలంలో పాల్గొనేందుకు దుబాయ్‌కు వచ్చాడు.పాంటింగ్ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటిల్స్‌కు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తుండగా బెలిస్.. పంజాబ్‌కు కోచ్‌గా ఉన్నాడు. ఈ ఇద్దరూ రేపు తమ జట్ల తరఫున వేలంలో ప్రాతినిథ్యం వహించే అవకాశముంది. పాంటింగ్, బెలిస్‌లు దుబాయ్ చేరుకోవడంపై అక్కడి మీడియా స్పందిస్తూ.. 'వాళ్లకు దేశం కంటే ఐపీఎలే ఎక్కువైంది' అని కామెంట్స్ చేసింది.ఇదే విషయమై ఆస్ట్రేలియా క్రికెటర్స్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్‌బర్గ్ స్పందిస్తూ.. ఇప్పటికే రెండు నెలల పాటు జరుగుతున్న ఐపీఎల్‌లో సెకండ్ విండో (సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రతిపాదనలున్నాయి) నిర్వహిస్తే అది టీ20 క్రికెట్‌తో పాటు లీగ్‌లపైనా తీవ్రమైన ప్రభావం చూపే అవకాశమున్నదని ఆందోళన వ్యక్తం చేశాడు. స్థానికంగా జరిగే ద్వైపాక్షిక సిరీస్‌లను, లీగ్‌లను వదిలేసుకుని ఆస్ట్రేలియా ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది విదేశీ లీగ్‌లకు ప్రాతినిథ్యమివ్వడం ఆందోళనకమరని ఆసీస్ మాజీలు కొంతకాలంగా వాపోతున్నారు.

## ముంబై కెప్టెన్సీ పోయింది.. భారత టీ20 సారథ్యం కూడా పోయినట్టేనా..? రోహిత్ ఫ్యూచర్‌పై సందిగ్ధత



టీమిండియా సారథి రోహిత్ శర్మ ను ఇటీవలే అతడి ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ రోల్ నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంతో రోహిత్.. ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడక తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతేడాది టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా సెమీస్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయిన తర్వాత రోహిత్ మళ్లీ భారత్ తరఫున అంతర్జాతీయ స్థాయిలో టీ20 ఆడలేదు. సెలక్టర్లు కూడా రోహిత్‌ను పక్కనబెట్టి హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పజెప్పారు. అతడే ఫ్యూచర్ కెప్టెన్ అని కూడి ఇదివరకే హింట్ కూడా ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో మరి వచ్చే ఏడాది అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్‌లో రోహిత్ ఆడతాడా..? ఆడితే కెప్టెన్‌గానే కొనసాగుతాడా..? లేక సాధారణ బ్యాటర్‌గానే బరిలోకి దిగుతాడా..? అన్నది ఆసక్తికరంగా అయితే ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ పోయినంత మాత్రానా భారత సారథికి వచ్చిన నష్టమేమీ లేదని, వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో భారత్ అతడి సారథ్యంలోనే బరిలోకి దిగుతుందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ముంబై కెప్టెన్సీ మార్పు అతడి జాతీయ జట్టు కెప్టెన్సీ మీద ఎటువంటి ప్రభావం చూపదని, టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు అతడి సారథ్యంలోనే ఆడుతుందని బోర్డు వర్గాలు తెలిపాయి.

## దాయాది ఓటమి కలిసొచ్చిన వేళ.. మళ్లీ అగ్రస్థానానికి టీమిండియా



ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత జట్టు మళ్లీ నంబర్ 1 స్టానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్టులో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. ఇక ఆసీస్ చేతిలో భారీ ఓటమితో పాక్ రెండో స్థానానికి పడిపోయింది.ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో కివీస్‌పై చారిత్రాత్మక టెస్టు విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## సూపర్ ఓవర్ థ్రిల్లర్.. వన్డేల్లో న్యూజిలాండ్‌పై పాకిస్థాన్‌కు తొలి విజయం



పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. కివీస్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టికరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 రన్స్ కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో, పాకిస్థాన్ వన్డేల్లో కివీస్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసిన పాక్ 11 రన్స్ బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం కివీస్ బ్యాటర్ అమేలియా కేర్.. సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒక సిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి డెవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది.


## దాయాది ఓటమి కలిసొచ్చిన వేళ.. మళ్లీ అగ్రస్థానానికి టీమిండియా



ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత జట్టు మళ్లీ నంబర్ 1 స్టానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్టులో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. ఇక ఆసీస్ చేతిలో భారీ ఓటమితో పాక్ రెండో స్థానానికి పడిపోయింది.ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో కివీస్‌పై చారిత్రాత్మక టెస్టు విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో కొనసాగుతున్నాయి.


తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
# సినిమా /
మంగళవారం 19 డిసెంబర్ 2023





# దళపతి 68లో కన్నడ స్టార్ హీరో.. వెంకట్ ప్రభుకు ధన్యవాదాలు అంటూ ట్వీట్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న చిత్రం దళపతి 68. వెంకట్ ప్రభు డైరెక్ట్ చేస్తున్నాడు. దళపతి 68లో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ మూవీ లవర్స్‌తోపాటు విజయ్ అభిమానులను ఖుషీ చేస్తోంది. ఈ చిత్రంలో మరో స్టార్ హీరో యాడ్ అయ్యాడు. తెలుగు, తమిళం, కన్నడతోపాటు పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ సంపాదించుకున్న కిచ్చా సుదీప్. ఫైనల్‌గా.. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ దళపతి 68లో భాగమవడం సంతోషంగా ఉంది. వన్ అండ్ ఓన్లీ దళపతి విజయ్‌తో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశమిచ్చిన వెంకట్ ప్రభుకు ధన్యవాదాలు. సార్ ఎప్పుడూ నాకు చాలా ప్రత్యేకమైన వ్యక్తి.. అంటూ వెంకట్ ప్రభుతో దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. ఈ వార్తను అందరితో పంచుకున్నాడు సుదీప్. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. దళపతి విజయ్ అండ్ వెంకట్ ప్రభు టీం కొన్ని రోజుల క్రితం థాయ్‌లాండ్ షూటింగ్ పూర్తి చేసుకొని బ్యాంకాక్ నుంచి చెన్నై తిరిగొచ్చాడని తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ పోర్షన్లు చిత్రీకరించారని సమాచారం. ఇటీవలే దళపతి డైరెక్టర్ వెంకట్ ప్రభు బ్యూటిఫుల్ లొకేషన్ టర్కీలో ఓ చారిత్రక కట్టడం ప్రాంగణంలో చెట్టు కింద కూర్చొని ఛాయ్ తాగుతున్న స్టిల్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో పాన్ ఇండియా కథాంశంతో



తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజయ్ డ్యుయల్ రోల్‌లో నటిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు.

# ట్రెండింగ్‌లో విజయ్ దేవరకొండ నయా లుక్




పెళ్లి చూపులు సినిమాతో ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యాడు విజయ్ దేవరకొండ. ఆ తర్వాత గీతగోవిందం, అర్జున్ రెడ్డి సినిమాలతో సూపర్ స్టార్‌డమ్ సంపాందించాడు. సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరోవైపు బిజినెస్ లో కూడా తనదైన స్టైల్‌లో ముందుకెళ్తున్నాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ లాంఛ్ చేసిన రౌడీ వేర్ (క్లాతింగ్ వేర్) ఎంత పాపులరో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలే కొత్తగా లాంఛ్ చేసిన స్ట్రీట్ కలెక్షన్‌లో మెస్మరైజింగ్ లుక్‌లో మెరిశాడు. ఆరెంజ్ టీ షర్ట్ – బ్రౌన్ కార్గోస్ ప్యాంట్‌లో ఉన్న విజయ్ దేవరకొండ క్లీన్ అండ్ నీట్ లుక్‌తో కారులో కూర్చున్న ఫొటో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోయిన విజయ్ దేవరకొండ నయా లుక్ చూసి నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు అభిమానులు, ఫాలోవర్లు, నెటిజన్లు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం పరశురాం పేట్ల డైరెక్షన్‌లో ఫ్యామిలీ స్టార్‌లో నటిస్తున్నాడు. 13గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే టైటిల్ లుక్‌ను షేర్ చేస్తూ లాంఛ్ చేసిన ఫ్యామిలీ స్టార్ గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గెస్ట్ రోల్‌లో మెరువనుంది. లైన్‌లో నిలబడి ఉల్లిపాయలు తేవడం.. టైంకు లేచి పిల్లలను రెడీ చేసి స్కూల్ పంపించడమనుకున్నావా.. సెటిల్‌మెంట్ అంటే..? అంటే అని అజయ్ ఘోష్ అంటుంటే.. భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఏ ఉల్లిపాయలు లైన్‌లో నిలబడి కొంటే వాడు మనిషి కాదా..పిల్లలను రెడీ చేస్తే వాడు మగాడు కాదా.. ఐరనే వంచాలా ఏంటీ..? కొబ్బరికాయ తేవడం మర్చిపోయా.. తలకాయ కొట్టేశా అంటూ ఫ్యామిలీ స్టార్ టీజర్‌లో విజయ్ దేవరకొండ సింపుల్, స్టైలిష్‌గా చెబుతున్న మాస్ డైలాగ్స్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న 54వ ప్రాజెక్ట్ కావడం విశేషం.

# ఈగల్ టార్గెట్ ఫిక్స్.. రవితేజ ట్రైలర్ అప్‌డేట్ లుక్ వైరల్





కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటిస్తున్న చిత్రం ఈగల్. అనుపమ పరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఈగల్ పోస్టర్లు, స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈగల్ మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ సాంగ్ ప్రోమోను లాంఛ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ఈగల్ టార్గెట్ ఫిక్సయిందని తెలియజేస్తూ ట్రైలర్ అప్డేట్ అందించాడు మాస్ మహారాజా రవితేజ. ఈగల్ టార్గెట్ ఫిక్స్.. సరైన షాట్ లక్ష్యంగా పెట్టుకుంటే.. అంటూ ఈగల్ ట్రైలర్‌ను డిసెంబర్ 20న సాయంత్రం 4:05 గంటలకు లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. లాంగ్ హెయిర్‌తో గుబురు గడ్డంతో ఉన్న రవితేజ గన్ పెట్టుకొని టార్గెట్‌పై గురి పెట్టిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని 2024 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే మాస్ మహారాజా లాంగ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని.. ముందున్న టేబుల్‌పై మోడ్రన్ గన్స్ కనిపిస్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు ఈగల్ టీజర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. రవితేజ మంటలు చెలరేగుతున్న ఓ ఇంటి ముందు పిస్తోల్ పట్టుకుని ఉన్న కాన్సెప్ట్ పోస్టర్‌తో ఈగల్ విధ్వంసంఎలా ఉంటుందో తెలియజేశారు. ఈగల్‌లో కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. రవితేజ దీంతోపాటు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో (వర్కింగ్ టైటిల్)తో సినిమా చేస్తుండగా..మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోంది.

# తేజ సజ్జా హనుమాన్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ఎక్కడంటే.. వివరాలివే..!




టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ హనుమాన్. తొలి తెలుగు సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్‌వర్మ డైరెక్ట్ చేస్తున్నాడు. హనుమాన్ టీజర్ ఇప్పటికే నెట్టింట్లో హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. యూనివర్సల్ కథాంశంతో హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న హనుమాన్ హాలీవుడ్ స్థాయికి తగ్గకుండా ఉండబోతుందని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు. తాజాగా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ అప్‌డేట్ అందించారు. హనుమాన్ ట్రైలర్‌ను డిసెంబర్ 19 ఏఎంబీ సినిమాస్‌లో స్క్రీన్ 1లో ఉదయం 10 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సాంగ్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి గౌరా హరి–అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో తెరకెక్కున్న ఈ మూవీకి అస్రిన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, వెంకట్ కుమార్ జెట్టీ లైన్ ప్రొడ్యూసర్‌గా, కుశాల్ రెడ్డి అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. జాంబిరెడ్డి తర్వాత తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న మొదటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో హనుమాన్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# శృతిహాసన్ అందాలకు దాసోహమవ్వాల్సిందే..



కమల్ హాసన్ గారాల పట్టిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. యాక్టర్‌గా, కంపోజర్‌గా, సింగర్‌గా రాణిస్తూ తనకంటూ స్పెషల్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది శృతిహాసన్. ఇటీవలే నాని నటించిన హాయ్‌నాన్నలో ఓడియమ్మా పార్టీ సాంగ్‌లో మెరిసి సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది శృతిహాసన్. ప్రస్తుతం అడివిశేష్‌తో కలిసి యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ప్రాజెక్ట్‌లో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నెట్టింట ఏదో ఒక అప్‌డేట్‌తో సందడి చేస్తున్న శృతిహాసన్ తాజాగా నలుపు రంగు చీరలో దర్శనమిస్తూ నెటిజన్లకు నిద్రపట్టకుండా చేస్తోంది. నలుపు రంగు చీరలో మెరిసిపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. మత్తెక్కించే చూపులతో అందాలు ఆరబోస్తూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజువల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. అడివిశేష్, శృతిహాసన్ మూవీకి డెకాయిట్ టైటిల్‌ను ఫిక్స్ చేశారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. శృతిహాసన్ మరోవైపు ప్రశాంత్ నీల్, ప్రభాస్ కాంబోలో వస్తున్న సలార్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బిగ్‌బాస్ విన్నర్‌కు బిగ్ షాక్.. పల్లవి ప్రశాంత్‌పై కేసు నమోదు

తెలుగు యూట్యూబర్, బిగ్‌బాస్ సీజన్ 7 విజేత పల్లవి ప్రశాంత్‌పై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం బిగ్‌బాస్ ఫైనల్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఫైనల్స్ నేపథ్యంలో సీజన్–7 షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోస్‌కు అమర్, ప్రశాంత్ అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అయితే పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ సీజన్ 7 విజేత అని ప్రకటించగానే ప్రశాంత్ అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో ఇరువురి అభిమానుల మధ్య మొదలైన వాగ్వాదం పరస్పర దాడులకు దారితీసింది. ఒకరినొకరు తోసుకుంటూ పిడిగుద్దులు గుద్దుకున్నారు. అటుగా వెళ్తున్న టీఎస్‌ఆర్టీసికి చెందిన 6 సిటీ బస్సులపై దాడిచేసి అద్దాలు పగలగొట్టారు. ఇక బందోబస్తుకు వచ్చిన పంజాగుట్ట పోలీస్ వాహనం అద్దంతో పాటు విధులు నిర్వర్తించడానికి వచ్చిన బెటాలియన్ బస్సు అద్దాన్ని కూడా అభిమానులు పగలగొట్టారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఇక ఈ దాడులను సుమోటోగా స్వీకరించిన జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంత్‌తో పాటు అతని అభిమానులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.


# రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/


Published and Printed by Vulloju Srinivas on Behalf of Sri Veena Publications Printed at Telangana Veena Flat N0: 204 Mythri Apartments,Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB ACT, Phone number: 040 35668720,RNI Reg N0.TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written